manachourasta
# మన చౌరాస్తా
The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 236 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం | 01.03.2025



# బట్టలూడదీసి కొట్టిస్తా..

- ఎరికి చెప్పకుంటావో చెప్పకో..
- నీ కోసం రూ.10 లక్షలైనా ఖర్చు పెడతా!
- జర్నలిస్టుకు కాంగ్రెస్ కార్యకర్త బెదిరింపు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :**

'నేను నిన్న జరిగిన మీటింగ్‌లో పాల్గొన్నా.. మీ పేపర్‌లో నా ఫొటో ఎందుకు పెట్టలేదు.. నేనంటే ఏమనుకుంటావ్.. నేను తల్చుకుంటే నిన్ను అంకుశంలో రాంరెడ్డిని కొట్టినట్టు బట్టలు ఊడదీసి కొడుతా.. అందుకు రూ.10 లక్షలు ఖర్చు అయినా పెడుతా..' అంటూ ఓ కాంగ్రెస్ నేత జర్నలిస్టుపై రుసరుసలాడాడు. జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిపై జర్నలిస్టు సంఘాలు మండిపడుతున్నాయి. జర్నలిస్టును దుర్భాలాడుతూ బెదిరింపులకు పాల్పడిన సదరు కార్యకర్తపై కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## అసలేం జరిగిందంటే..

జనగామకు చెందిన మహమ్మద్ అబిద్ ఫైసల్ ఖురేషి మున్సిఫ్ (ఉర్దూ) దినపత్రికకు స్టాఫ్ రిపోర్టర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 25వ తేదీన జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా అధ్యక్షతన రంజాన్ పండుగపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆ రోజు జరిగిన సమావేశానికి సంబంధించిన వార్త మున్సిఫ్ దిన పత్రికలో మరుసటి రోజు ప్రచురితమైంది. ఈ వార్తకు సంబంధించి జనగామకు చెందిన కాంగ్రెస్ నాయకుడు మహ మ్మద్ అజార్ ఈ నెల 27న (గురువారం) సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో సదరు రిపోర్టర్‌కు ఫోన్ చేశాడు. కలెక్టర్ సమావేశంలో ఉన్నా.. తన ఫొటో ఎందుకు వార్తలో రాలేదని దుర్భాషలాడాడు. విలేకరి ఫ్యామిలీని సైతం వదలలేదు. 'నా గురించి నీకు తెలియదు అంకుశం సినిమాలో రాంరెడ్డిని కొట్టినట్టు కొట్టిస్తా.. అందుకు రూ.10 లక్షలు అయినా ఖర్చు చేస్తా..' అంటూ బెదిరించినట్టు బాధితుడు పోలీసులకు ఇచ్చిన దరఖాస్తులో వాపోయాడు. దీంతో భయాందోళనకు గురైన సదరు విలేకరి అబిద్ ఫైసల్ ఖురేషి శుక్రవారం స్థానికంగా ఉన్న జర్నలిస్టులకు విషయాన్ని వివరించారు. వారి సలహా మేరకు తనను బెదిరించిన అజార్‌పై చర్యలు తీసుకుని తనకు రక్షణ కల్పించాలని జనగామ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## పైరవీల పేరుతో దందా..!

కాంగ్రెస్ కార్యకర్తగా చలామణి అవుతున్న అజార్ తీరుపై పలు విమర్శలు ఉన్నాయి. ఆయన నిత్యం కొందరు ప్రభుత్వ అధికారులు, పోలీసులతో అంటకాగుతూ పలు సెటిల్‌మెంట్లు చేస్తున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. పట్టణంలో రైల్వే స్టేషన్ ప్రాంతంలో ఉంటూ నిత్యం పోలీస్ స్టేషన్ వచ్చే వారిని పసిగట్టి పోలీసులు తనకు సన్నిహితులని ప్రచారం చేసుకుంటూ వారి సమస్యలు తీరుస్తానని నమ్మబలికి డబ్బులు దండుకుంటాడనే కొందరు లీడర్లు గుసగుసలాడుకుంటున్నారు. పోలీసులకు సైతం తాను విలేకరిని అని చెప్పుకుంటూ స్టేషన్‌లో తిరుగుతుంటాడనే ఆ వర్గాలు చెబుతున్నాయి.

## జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి

జనగామలో జర్నలిస్టులపై జరుతున్న దాడులు, బెదిరింపులను అడ్డుకోవాలని పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనలో టీవీ 9 జర్నలిస్టు కాసాని ఉపేందర్‌పై జరిగిన దాడి మరువకముందే తాజాగా మున్సిఫ్ దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ అబిద్ ఫైసల్ ఖురేషిపై బెదిరింపు ఘటన జరుగడాన్ని జర్నలిస్టు నేత తీవ్రంగా ఖండించారు. జరిగిన ఘటనలపై పోలీసులు విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, మరో మారు ఇలాంటి ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘాల నేతలు జాల రమేష్, ఎస్.భిక్షపతి, ఉప్పలంచి నరేందర్, బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్, చీల కిరణ్ కుమార్, జమాల్ షరీఫ్, ఉపేందర్, ఎజాజ్, తిప్పారపు ఉపేందర్, గుడికందుల కృష్ణ, గన్ను కార్తీక్, ఓంకార్, క్రాంతి పాల్గొన్నారు.



సీఐకి ఫిర్యాదు చేస్తున్న జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు




## సమగ్ర సర్వే వివరాలు పక్కాగా ఉండాలి

2

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా



## జర్నలిస్టులకు ప్రమాద బీమ సంతోషకరం..

3

- జగిత్యాల కలెక్టర్ సత్య ప్రసాద్




## బాలయేసు స్కూల్‌ను సీజ్ చేయాలి

2

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ భిక్షం

General News




# సర్వే వివరాలను పక్కాగా నమోదు చేయాలి

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో పక్కాగా నమోదు చేయాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి ఎంపీడీఓలతో డేటా ఎంట్రీ ప్రక్రియపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఆయన మాట్లాడుతూ.. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల (సమగ్ర ఇంటింటి కుటుంబ) సర్వేలో వివరాలను నమోదు కాని కుటుంబాల కోసం ఈ నెల 16 నుంచి 28 వరకు మరోసారి జరిగిన సర్వేలో భాగంగా వచ్చిన వివరాలను వెంటనే ఆన్‌లైన్ లో నమోదు చేయాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో, అలాగే మండలాల వారీగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయని? వచ్చిన దరఖాస్తులకు సంబంధించి సర్వే పూర్తి అయ్యిందా? లేదా? అని కలెక్టర్ పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో కార్యాలయం, ప్రజాపాలన సేవా కేంద్రాలు, టోల్ ఫ్రీ నంబర్ ద్వారా, అలాగే ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను వెంటనే ఆన్‌లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లకి సంబంధించి కలెక్టర్ మాట్లాడుతూ.. ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 జాబితాలను త్వరగా పరిశీలన పూర్తిచేసి, గ్రామాల వారీగా తుది జాబితాను తయారు చేయాలన్నారు. జాబితాలో ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే కచ్చితమైన కారణాలు ఉండాలన్నారు. అర్హుల వివరాలు మాత్రమే ఉండాలని, ప్రభుత్వం నిర్దేశించిన నియమాలకు అనుగుణంగా జాబితాలను తయారు చేయాలని, నిబంధనలను పాటించకుండా అనర్హులను జాబితాలో చేరిస్తే ఆయా పంచాయతీ కార్యదర్శులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సమీక్షలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ మాత్రు నాయక్, ఎంపిడిఓలు పాల్గొన్నారు.

# బాలయేసు పాఠశాలను సీజ్ చేయాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం

**జనగామ , మన చౌరాస్తా :** బాల యేసు ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం ఆరోపించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశం కి జిల్లా ఉపాధ్యక్షురాలు సుమ అధ్యక్షత వహించగా ధర్మభిక్షం మాట్లాడుతూ దేవరుప్పుల మండల కేంద్రంలోని బాల యేసు ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యా హక్కు చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని అన్నారు. పేద విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు.2009 విద్య హక్కు చట్టానికి వ్యతిరేకంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల పక్షాన నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న స్కూల్ ప్రిన్సిపాల్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకుండా స్కూల్ యజమాన్యం అధికారులతో కుమ్మక్కయ్యారని ఆరోపించారు. రెండు నెలల క్రితం స్కూల్ బస్సు కిందపడి ఒక రెండు సంవత్సరాల




బాబు డ్రైవర్ల నిర్లక్ష్యంతో చనిపోతే డబ్బు ఇస్తే ఎవరు ఏం చేయలేరు అని అహంకారంతో మాట్లాడినారని అన్నారు. ఈ అంశంపై వెంటనే స్పందించి బాల యేసు ఇంగ్లీష్ మీడియం స్కూల్ పై చర్యలు తీసుకొని స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఆర్యా, రాజేష్, సౌజన్య, సాత్విక, స్నేహ, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**చేర్యాల, మన చౌరాస్తా :** ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు అందె అశోక్, అంబటి అంజయ్య, బండోజు భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం టీయూఎఫ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి కి చేర్యాల పోస్ట్ ఆఫీసు నుంచి పోస్టుకార్డులు పంపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర సాధన కోసం ఎంతో మంది ఉద్యమకారులు కేసులు పాలై జైలు జీవితాలు గడిపి ఆర్థికంగా ఎంతో నష్టపోయారని, ఉద్యమకారుల పరిస్థితిలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీ మేరకు ఉద్యమకారులకు 25 వేల రూపాయల పింఛన్, 250 గజాల ఇంటి స్థలం, ఉద్యమకారులకు గుర్తింపు కార్డు, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 లోపు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఎండీ. జహురద్దీన్, తౌట రమేష్, గజ్జల సురేందర్, మ్యాక యాదయ్య, అంజయ్య, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

# తరిగొప్పల స్కూల్ సైన్స్ సంబురం

**తరిగొప్పుల, మన చౌరాస్తా :** తరిగొప్పుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుల్లో సృజనాత్మకతను సైన్స్ ప్రావీణ్యతను పెంచి, భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలనే సదుద్దేశ్యంతో పాఠశాల స్థాయి సైన్స్ సంబరం నిర్వహించారు. పాఠశాలలో సైన్స్ రంగోలి, ఎగ్జిబిషన్, క్విజ్ వంటి కార్యక్రమాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు రవీందర్ మాట్లాడుతూ చదువు ఎంత ముఖ్యమో , పరిశోధనలు చేయాలనే జిజ్ఞాస అంతే ముఖ్యమని, శాస్త్రీయ ఫలాలు ప్రతి సామాన్యుడికి అందాలని తెలిపారు. రాబోయే తరం మరిన్ని ఆవిష్కరణలకు సంసిద్ధం కావాలంటే విద్యార్థి దశ నుండే సైన్స్ పట్ల భౌతిక నియమాల పట్ల ఆసక్తి కలిగించాలని, నిత్య జీవితంలో మానవులకు ఎన్నో సమస్యలు ఎదురవుతాయని, వాటిని సైన్స్ పద్ధతిలో పరిష్కరించినపుడే ప్రగతి సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాలెపు విజయ, గాదె జోసెఫ్ బేబి, ఆవుల అమర్నాథ్, దొంతుల శ్రీనివాస్, గూడ నాగరాణి, తెజావత్ శ్రీనివాస్, నాగవెల్లి అనిత, అజహర్ సుల్తానా, మారోజు కవిత శ్రీ, పుప్పాల సుమలత, ఎం రవి, పాకాల కుమారస్వామి, గొపగొని సంధ్య ,కౌడ లక్ష్మీనారాయణ,జంగ బాబు, తాడికొండ మహాలక్ష్మి, కన్నారపు అనూష, కరుణ, ఆర్ట్ టీచర్ సురేందర్ పాల్గొన్నారు.



Local News



# జర్నలిస్టులకు ప్రమాద బీమా కల్పించడం సంతోషకరం

**జగిత్యాల కలెక్టర్ సత్య ప్రసాద్**

**జగిత్యాల, మన చౌరాస్తా :** జర్నలిస్టులపై దాడులకు సంబంధించిన కమిటీని పునరుద్ధరించాలి అని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సత్య ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో యూనియన్ అందజేస్తున్న ఉచిత ప్రమాద బీమా పత్రాలను సభ్యులకు శుక్రవారం కలెక్టర్ అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టులకు టి.ఎస్.జే.యు ఇస్తున్నటువంటి 5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా ఇవ్వడం ఆ సంతోషకరం అని అన్నారు.విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.టీ.ఎస్.జే.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ... జర్నలిస్టులకు గల సమస్యలను మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ నీ కోరారు.ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్,రాష్ట్రా ఆర్గనైజింగ్ సెక్రటరీ అవునూరి సంపత్, కోరుట్ల నియోజకవర్గ కమిటీ గౌరవ అధ్యక్షులు దీకొండ మురళి, అధ్యక్షులు జోరిగే శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, కోశాధికారి ఓంకారి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి కోయాల్కర్ నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడ దివాకర్, మీడియా ఇంచార్జి నన్నాపురజ్ రవిరాజ్, ఈసీ మెంబర్లు పండిత్ రాజేందర్, సయ్యద్ ఫిరోజ్,గట్ల శ్రీనివాస్,దూది గణేష్, సభ్యులు మద్దెనపల్లి నాగేష్, బెజ్జరాపు శ్రీకాంత్, దగ్గుల అశోక్, బెజ్జరాపు శ్రీనివాస్, చొక్కాల రవీందర్, సుద్దాల హరీష్, వెంకటరమణ, గుండవేణి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు కష్టపడి చదవాలి

**జనగామ, మన చౌరాస్తా :** విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాలలో ఉండాలని, చదివిన స్కూలుకు, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకురావాలని డాక్టర్ రాజమౌళి అన్నారు. సెవెన్ రా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పెంబర్తి గ్రామంలో జిల్లా ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రాజమౌళి, ఫౌండేషన్ చైర్మన్ తిప్పారపు కీర్తి కుమార్, తెలంగాణ ఉద్యమ నాయకులు అందే రవి, సీనియర్ జర్నలిస్ట్ మనోహర్ హాజరయ్యారు. విద్యార్థులకు ప్యాడ్స్ ను పంపిణీ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులను సాధించాలన్నారు. డాక్టర్ రాజమౌళి మాట్లాడుతూ తాను కూడా 1972 లో ఇదే పాఠశాలలో చదివి డాక్టర్ గా ఉన్నత స్థానాల్లో ఉన్నానని, తమ గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలంటే కష్టపడి చదివే మనస్తత్వాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. పాఠశాల నుంచి మొదటి మూడు స్థానాల్లో మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు బహుమతిని అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, ఎమ్మార్పీఎస్ నాయకులు భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.



## నారాయణలో అకాడమిక్ ఫెయిర్

జనగామ, మన చౌరాస్తా : జనగామ జిల్లా కేంద్రంలోని నారాయణ హైస్కూల్లో సైన్స్ డే సందర్భంగా అకాడమిక్ ఫెయిర్ నిర్వహించారు. ఉత్సవాలు పాఠశాల ప్రిన్సిపాల్ ఫర్హానా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యం, సృజనాత్మకతను వెలికితీసి నూతన ఆవిష్కరణలకు నాంది పలికేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడుతాయని, మనం చేసే ప్రతి పనిలోనూ సైన్స్ దాగి ఉంటుందని, సమజానికి అవసరమయ్యే ఆవిష్కరణలు చేయడం ద్వారా పేదవారికి సేవ చేసినట్లవుతుందని ముఖ్య అతిథిగా డీజీఎం రిజ్వాన అన్నారు. కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాసచారి, ఈ కిడ్స్ కోఆర్డినేటర్ శిరీష మేడం, డాక్టర్ నరసయ్య, ఏబీవీ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్, రవీంద్ర నాయక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఏబీవీ డిగ్రీ కాలేజ్ , ఏవో గణేష్ , అకాడమిక్ డీన్ విక్రమ్ , ఈ ఛాన్స్ ప్రిన్సిపల్ సుష్మ , ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపల్ శ్రీలేఖ మరియుఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. విద్యార్థులు తయారుచేసిన ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి.



## హాస్టళ్లలో అధికారులు..

**కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశానుసారం శుక్రవారం ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, క్లస్టర్, నోడల్ అధికారులందరూ రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలను సందర్శించి తనిఖీలు చేపట్టారు. జిల్లాలోని వివిధ మండలాల్లోని రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలను సందర్శించి, వాటిల్లోని పరిశుభ్రతా చర్యలు, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యార్థుల శ్రేయస్సు, బోధనా సామర్థ్యాలు, ఆహార భద్రత తదితర వాటిని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు. - మన చౌరాస్తా, జనగామ**





## గుడ్ న్యూస్ చెప్పిన

# కియారా

హీరోయిన్ కియారా అడ్వాణీ, నటుడు సిద్ధార్థ్ మల్హోత్ర దంపతులు గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు పరోక్షంగా వెల్లడిరచారు. బేబీ సాక్స్‌ను చేతుల్లో పట్టుకున్న ఫొటోను ఇన్‌స్టా వేదికగా షేర్ చేశారు. “మా జీవితానికి సంబంధించిన అద్భుతమైన బహుమతి త్వరలో రానుంది” అని ఇంస్టాగ్రామ్ వేదిక పోస్ట్ చేశారు. దీనికి బేబీ ఎమోజీని జత చేశారు. దీనిపై పలువురు నెటిజన్లు స్పందిస్తూ స్టార్ కపుల్‌కు అభినందనలు తెలుపుతున్నారు. రకుల్, కరీనా కపూర్, నేహా ధూపియా, ఏక్తా కపూర్ కియారా దంపతులకి శుభాకాంక్షలు తెలిపారు. ‘షేర్షా ’ సినిమా కోసం తొలిసారి వీరిద్దరూ కలిసి నటించారు. ఆ సినిమా చిత్రీకరణ సమయంలోనే స్నేహం ఏర్పడిరది. కొంతకాలానికే అది ప్రేమగా మారడంతో కుటుంబ సభ్యుల సమక్షంలో 2023 ఫిబ్రవరి 7న పెళ్లి చేసుకున్నారు. వివాహం తర్వాత కూడా వీరిద్దరూ సినిమాల్లో యాక్ట్ చేస్తున్నారు. కియారా అడ్వాణీ నటించిన ‘గేమ్ ఛేంజర్’ సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు వచ్చింది.